తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

జాతీయ దిన పత్రిక

RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

24 ఆగస్టు 2025

సంపుటి : 5


సంచిక : 3

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## రోదసి అన్వేషణకు సిద్ధం కండి

- భారత శాస్త్రవేత్తలకు మోదీ పిలుపు

న్యూఢిల్లీ

అంతరిక్ష శాస్త్రవేత్తలకు కొత్త ఛాలెంజ్ విసిరారు ప్రధాని మోదీ. రోదసి అన్వేషణ చేపట్టాలని ఆయన కోరారు. మానవాళి భవిష్యత్తు కోసం అంతరిక్ష రహస్యాలను ఛేధించాలని ఆయన శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ సందేశం వినిపించారు. ఆయన తన సోషల్ మీడియాలో ఇవాళ ఓ వీడియోను పోస్టు చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే అంతరిక్ష ప్రయోగాల కోసం ఆస్ట్రోనాట్ల బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. యువత దీనిలో భాగం కావాలన్నారు. అతి సుదీర్ఘ దూరంలో ఉన్న గెలాక్సీలు, అంతరిక్షం అధ్యయనం చేయాలన్నారు. చంద్రుడి మీదకు, మార్స్ మీదకు వెళ్లామని, డీప్ స్పేస్ అంశంలో మరింత లోతుగా అన్వేషణ చేపట్టాలని, మానవాళికి ఉపయోగపడే అనేక రహస్యాలు అక్కడ

-మిగతా 2 లో



## ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ ఫ్రీ

- వాహనదారులకు గుడ్‌న్యూస్ చెప్పిన మహారాష్ట్ర ప్రభుత్వం..
- ఈ నిర్ణయం ఆగస్టు 22 నుంచి అమల్లోకి వచ్చినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ వెల్లడి

న్యూఢిల్లీ

వాహనదారులకు మహారాష్ట్రం సర్కార్ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని టోల్‌ప్లాజాల వద్ద ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో ఐకానిక్ అటల్ సేతు , ముంబై-పూణె ఎక్స్‌ప్రెస్‌వే, సమృద్ధి మహామార్గ్ సహా కీలక రహదారులపై ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం ఆగస్టు 22 నుంచి అమల్లోకి వచ్చినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లు, ఈ-బస్సులను టోల్ టాక్స్ ఫ్రీ విధానం వర్తించనున్నట్లు పేర్కొన్నారు.కాగా, భారత్‌లో కాలుష్యం కోరలు చాస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం ఎంత ప్రమాదకరంగా మారిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎన్ని చర్యలు చేపట్టినా మార్పు రావడం లేదు. ముంబైలో కూడా పరిస్థితి నానాటికీ దిగజారుతోంది.

-మిగతా 2 లో




# ఓట్ చోరీపై రాష్ట్రంలోను నిరసనలు

## లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్

- పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు
- బీసీ బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం
- కేసీఆర్ సవరణతో బీసీలకు తీరని అన్యాయం
- గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్ తరంగాలు

ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని

-మిగతా 2 లో





## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

- దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
- నాలాలను రక్షించంతో పాటు... ఆక్రమణలు తొలగిస్తున్నాం

హైదరాబాద్,

హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు– చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని

-మిగతా 2 లో



## అమెరికాకు పోస్టల్ సేవలు బంద్

- భారత్ కీలక నిర్ణయం..
- ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత

న్యూఢిల్లీ తరంగాలు

భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేయనున్నది.ఈ మేరకు తపాలా శాఖ శనివారం ప్రకటించింది. అమెరికా సుంకాలకు సంబంధించిన మార్పులు ఈ నెల చివరి నుంచి అమలులోకి రానున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25 నుంచి ఆ దేశానికి పోస్టల్ కన్వెన్‌మెంట్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ శనివారం

-మిగతా 2 లో

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

- అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్, తరంగాలు

బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ

-మిగతా 2 లో




## మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

- మూసీ పునరుద్ధరణలో వెనక్కి పోము
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

హైదరాబాద్,తరంగాలు

సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారని మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోందని, భావి తరాల కోసం నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతామని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం

-మిగతా 2 లో



## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

- పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్
- ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్

న్యూఢిల్లీ

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు

-మిగతా 2 లో

## 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

### కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి



- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

హైదరాబాద్, తరంగాలు

బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన

-మిగతా 2 లో

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

- రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కేటీఆర్ లేఖ



హైదరాబాద్,

సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఓట్ చోరీపై రాష్ట్రంలోను నిరసనలు

(మొదటి తరువాయి)

పిలుపునిచ్చారు. రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలునిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ-సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి

వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

(మొదటి తరువాయి)




అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి

గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్ఎస్ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శతృవులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

(మొదటి తరువాయి)

బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవారడ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు- చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ - న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ-పీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(-టె-క్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీ-పీఐ - తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

(మొదటి తరువాయి)

కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని

ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.

అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిపెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

(మొదటి తరువాయి)

టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ - టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు. మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు.

## రోదసి అన్వేషణకు సిద్ధం కండి

(మొదటి తరువాయి)

ఉంటాయన్నారు.అంతరిక్ష రంగంలో భారత్ ఒక్కొక్క మైలురాయి అందుకుంటోందని, ఇది దేశానికి గర్వకారణమన్నారు. నేషనల్ స్పేస్ డే సందర్భంగా.. అంతరిక్ష రంగంతో సంబంధం ఉన్న శాస్త్రవేత్తలు, యువతకు ఆయన విషెస్ తెలిపారు. సెమీ క్రయోజనిక్ ఇంజిన్లు, ఎలక్ట్రానిక్ ప్రొపల్షన్ లాంటి టెక్నాలజీ సంబంధిత అంశాల్లో భారత్ అత్యాధునికంగా దూసుకెళ్తోందన్నారు. భారత్ త్వరలో గగన్‌యాన్ మిషన్‌ను లాంచ్ చేస్తుందని, రాబోయే రోజుల్లో స్వంత అంతరిక్ష కేంద్రాన్ని ఇండియా నిర్మిస్తుందని ప్రధాని చెప్పారు. భారత పరిపాలనా వ్యవస్థలో స్పేస్ టెక్నాలజీ అధిక భాగంగా మారిందన్నారు. పంట బీమా పథకాలు, మత్స్యకారుల రక్షణ, విపత్తు సహాయక చర్యలన్నీ ఇప్పుడు శాటిలైట్ ఆధారితంగా జరుగుతున్నట్లు ఆయన వెల్లడించా. అంతరిక్ష రంగంలో భారత్ సాధిస్తున్న ప్రగతి.. దేశ సాధారణ ప్రజల జీవితాలను మరింత సులభతరం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

## ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ ఫ్రీ

(మొదటి తరువాయి)

దీంతో కాలుష్య నియంత్రణకు మహా సర్కార్ చర్యలు చేపట్టింది. కాలుష్య రహిత వాహనాలను ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ విధానం వల్ల అధికశాతం మంది ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతారని, తద్వారా కాలుష్యం నుంచి బయటపడొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

(మొదటి తరువాయి)

సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ÷ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు.

అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ- సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

## అమెరికాకు పోస్టల్ సేవలు బంద్

(మొదటి తరువాయి)

వెల్లడించింది.కాగా, అమెరికా విధించిన టారిఫ్ డ్యూటీ కలెక్షన్ ప్రక్రియపై ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఆగస్ట్ 25 తర్వాత అమెరికాకు పోస్టల్ పార్శిల్స్‌ను తీసుకెళ్లబోమని పలు విమానయాన సంస్థలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో దీనికి అనుగుణంగా ఆగస్ట్ 25 నుంచి వంద డాలర్ల వరకు విలువైన లేఖలు, పత్రాలు, బహుమతి వస్తువులు మినహా మిగతా అన్ని రకాల వస్తువుల బుకింగ్స్‌ను నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. మరోవైపు ఇప్పటికే పార్శిల్‌లను బుక్ చేసుకున్న, పంపలేని కస్టమర్లు రీఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని పోస్టల్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. 'కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి తపాలా శాఖ తీవ్రంగా చింతిస్తోంది, వీలైనంత త్వరగా అమెరికాకు పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

(మొదటి తరువాయి)

సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-÷-ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ-ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలపై పోరాడుదాం





**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ నాయక్**

**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు.23, తరంగాలు:** కేసముద్రం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన లక్ష్మి సాయి గార్డెన్స్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీజేపీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ మదన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరిట ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాబందుల్లా దూసుకుంటే దాదాపు 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న దున్నపోతు మీద వర్షంపడినట్టువ్యవహరిస్తుందనిమండిపడ్డారు. ప్రజా సమస్యల మీద బిజెపి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేపట్టి,కెసిఆర్ ను గద్దె దించడంలో ప్రధాన పాత్ర పోషించిందని గుర్తు చేసారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కేసముద్రం మండలంలో ఉన్నటువంటి గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చెందలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని స్తానిక సంస్థలకు సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించక పోవట వలన గ్రామా పంచాయతిలకు రావలిసిన కోట్లాది రూపాయల కేంద్ర నిధులు మురిగి పోయి గ్రామిణా అభివృద్ధికుంటుపడుతున్నది, గ్రామ పంచాయతీలలో పంచాయతి అధికారులకు పరిపాలనభారంవుతన్నది. కావున వెంటనే అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యకర్తలు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం కేసముద్రం తహాశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలిగా వెల్లి కేసముద్రం మండలం లోని వివిధ గ్రామల ప్రజలు ఎదుర్కుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసారు. ఈమేరకు బిజెపి మండల అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గత వారం పది రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని ఉప్పరపల్లి , ఇంటికన్నె , వేంకటగిరి, కాట్రపల్లె, అర్పనపల్లె, మహమూద్ పట్నం, తాళ్ళపూసపల్లి, నారాయణపురం,అన్నారం, గాంధీ నగరం, సప్పిడిగుట్టతండ, కోరుకొండపల్లి, మేగ్య తండ,అనేక తండా గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు, రోడ్లపై నీళ్లు నిలవడం, బురద ఏర్పడటం, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుపోవడం, మురుగునీటి నిల్వతో సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే కేసముద్రం మండలం లోని అన్ని గ్రామాలలో పారిశుధ్యం, నీటి సరఫరా సరైన రోడ్డు, రవాణ, విద్యుత్ , మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని ,భారీ వర్షాల కారణంగా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా గ్రామాలలో పేరుకు పోయిన మురుగు నీరును తొలగించి , బ్లీచింగ్ పౌదరు చల్లి మరియు అంటువ్యాధులు ప్రబలకుండా నివారించాలి ,మురుగు నీటి కాలువలను శుభ్రపరచాలి, పైప్‌లైన్ వ్యవస్థలను మెరుగుపరచి, గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి.కేసముద్రం మండలం లోని గ్రామాలలో అంటు వ్యాధుల నివారణ కు మండల వైద్య శాఖా అధికారులచే తగు చర్యలు చేపట్టాలి .కల్వల గ్రామంలో మురుగు నీరు బయటకు పోయే కనీస వసతులు లేక పోవడంతో గ్రామస్థులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మెయిన్ రోడ్డు మరియు కాలనీల్లో డ్రైనేజీ లేకకపోవడంతో రోడ్లపైనే మురుగు నీరు, వరద నిరు ప్రవహిస్తోంది. దీంతో ఈగలు, దోమలు ఇళ్లలోకి వస్తుండడంతో అనారోగ్యానికి గురవుతున్నారు. గతంలో సెల్యులైటిస్, బోదకాలు , డెంగ్యూ జ్వరాలతో కలువల బాదపడ్డారు.కావున ఆ గ్రామంలో మెయిన్ రోడ్డు మరియు కాలనీల్లో డ్రైనేజీ నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల డిమాండ్ చేసారు.దీనికి తోడు ఇప్పుడు ఈ గ్రామంలో మనుషుల జనాభా కంటే కోతుల, కుక్కల సంఖ్యనే ఎక్కువగా ఉంది. భయటికి వెళ్ళాలంటేనే జనంభయపడుతున్నారని , గ్రామాల్లో ప్రజల పై కోతులు, కుక్కల దాడులు పెరిగి అనేక మంది ప్రజలు తీవ్ర గాయాల పాలైనారు.అంతే కాకుండా ఇక్కడ ప్రజలు ఆరుతడి పంటలు సాగు చేయడం వదిలేసారు. ఇప్పటికే ఇండ్లలన్నింటిని ద్వసం చేస్తున్నాయి . గతంలో మనుషులని చూస్తే కోతులు భయపడి పరుగులు తీసేవి. కాని ఇప్పుడు కోతులను, కుక్కలను చూసి మనుషులు భయపడే పరిస్థితి నెలకొందికావున కేసముద్రం మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న కోతుల, కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాటానికి తగు చర్యలు తీసుకోవాలని బిజెపి మండల శాఖ తరుపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు నాగేశ్వర చారి,ఉపేందర్ , మండల ఉపాధ్యక్షులు కొండపల్లి మహేందర్ రెడ్డి ,నాగరాబోయిన చంద్రకళ, కార్యదర్శి జాటోత్ నరేష్ ,మాల్యాల రాములు, పూర్ణకంటి భాస్కర్ , బండి వెంకన్న ,శ్రీను ,రమేష్ నాయక్ ,సురేష్ నాయక్ ,మంగా వెంకన్న, భుక్య విజయ్ , జంగిటి అనిల్ ,సింగంశెట్టి మధుకర్ , పరకాల మురళీ మైనారిటీ మోర్చా నాయకుడు ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు సన్మానం





**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 23,తరంగాలు :** ఎర్రబెల్లి ప్రదీప్ రావు ను బిజెపి నాయకులతో కలిసి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి వరంగల్ జిల్లా పాలకవర్గ సభ్యుల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు ను వారి స్వగృహం నందు వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు,సిద్ధం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటు

**సిపిఐ మండల కన్వీనర్‌చొప్పరి శేఖర్**




**కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి ఆగస్టు 23, తరంగాలు:** భారత కమ్యూనిస్ట్ పార్టీ ముద్దు బిడ్డ సిపిఐ మాజి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు.ఈ సందర్భంగా సిపిఐ కేసముద్రం మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికినివాళు లర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ మాట్లాడుతూ ఎ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి ఉద్యమం నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం,సి.పి.ఐ.ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యులు గా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్ర నిర్వహించి ఫ్లోరైడ్ సమస్యల పై పార్లమెంట్లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కోరికు తుది శ్వాస వరకు మీరు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి,మీ మరణంతో కమ్యూనిస్ట్ పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయన వారి ఆశయ సాధనకై ప్రతి కమ్యూనిస్ట్ పాటుపడాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఎస్ ఇమామ్ అలీ, మడత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాలు కృషి చేయాలి,






**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు.23, తరంగాలు:** విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాలు కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు .శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి, సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించుటకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు.సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అని, ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని,అందులో కీలకపాత్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ద్వారా పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందని, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు. మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యా సంస్థలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు, ఈ సందర్భంగా వారు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను పరిశీలించారు,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు,మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమం తో పాటు అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు,ఈ పర్యటనలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం తహసిల్దార్ వివేక్, ఎంపిడిఓ క్రాంతి, సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం అన్నదాత అవస్థలు

**రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి**

**బిఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి**



**గణపురం ఆగస్టు 23, తరంగాలు:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం(ము) మండలంలో యూరియా సరిపడా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జిల్లా యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని ఘనపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు యూరియా అందించలేని దుస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ధర్నా చేస్తామని అన్నారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు తోట మానస శ్రీనివాస్, పెంచల రవీందర్, నాయకులు బైరగాని కుమారస్వామి, ఉడుత సాంబయ్య, పేరాల దేవేందర్ రావు, మామిండ్ల సాంబయ్య, గాజర్ల చింటూ, వాజిద్, తదితరులు ఉన్నారు

## రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలి

**కేంద్ర ప్రభుత్వ పథకాలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం**

**బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**గణపురం ఆగస్టు 23 తరంగాలు:** పేద ప్రజలకు ఎంతో మేలు చేసే కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదేవిధంగా కొనసాగిందని ప్రస్తుత ప్రభుత్వం అదే బాటలో నడుస్తుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉండే మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం ప్రవేశపెట్టిందని ఆ పథకం వల్ల గర్భిణీ స్త్రీలకు రెండు విడతల్లో అంగన్వాడి కేంద్రాల ద్వారా సుమారు 5000 రూపాయలు వారికి అందించే అవకాశం ఉంటుందని నవీన్ రావు అన్నారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల 12 సంవత్సరాల పాటు నిరుపేద కుటుంబాల మహిళలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వ పథకాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## శని అమావాస్య సందర్భంగా గ్రామదేవతలకు పూజలు





**గణపురం ఆగస్టు 23 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం చివరి రోజు శని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం త్రివేణి సంగమ జలాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్, తాంబత్తుల ప్రభాకర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో అనేక ప్రయోజనాలు..

**- ఏవో రామడుగు వాణి**






**పాలేరు ఆర్సీ,23 ఆగస్టు23 (తరంగాలు) :** నానో యూరియా వాడకంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులకు నానో యూరియా ప్రయోజనాలను వివరించారు. 500మిల్లీ లీటర్ల నానో యూరియా ఒక బస్తా యూరియాతో సమానమని తెలియజేశారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో ఖర్చు తక్కువ అవుతుందని, నేరుగా ఆకుల పైన పిచికారీ చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, పురుగు మందులతో కూడా కలిపి పిచికారీ చేసుకోవచ్చని తెలిపారు. వాతావరణ, నీటి కాలుష్యం, భూమి కాలుష్యాన్ని కూడా నానో యూరియా వాడడం వల్ల తగ్గించవచ్చని సూచించారు. అనంతరం కేశవాపురం గ్రామంలోని లక్ష్మీనారాయణ అనే రైతు వరి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ వారి సూచన మేరకు నానో యూరియా, నానో డీఏపీ కలిపి పిచికారీ చేయగా వారి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సౌమ్య, ప్రియాంక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన కూనూరు విద్యార్థినులు



రిషిత



పూజ శ్రీ

**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 23, (తరంగాలు):** ఈనెల 23,24తేదీలలో కొమురంభీం జిల్లా గోలేటి నందు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ స్త్రీ,పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనూరు లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులు సి హెచ్. పూజ శ్రీ, యస్. రిషిత లు స్త్రీల విభాగంలో ఎంపికై జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు హెడ్మాస్టర్ ఎండి పర్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్ ను ఆయన అభినందించారు.పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఈ ఇద్దరు క్రీడాకారిణులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ సాధించారు. కాగా అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన సిహెచ్ పూజ శ్రీ జాతీయ స్థాయికి ఎంపికైనారు. పూజ శ్రీ స్టార్ ఆఫ్ ఇండియా గా ఎదిగి ఫిజికల్ ఎడ్యుకేషన్ రంగంలో స్థిరపడాలని లక్ష్యం పెట్టుకోగా, రిషిత స్పోర్ట్స్ కోటాలో ఎన్ ఐటీ, ఐఐటీలో సీటు పొందడం లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు.విద్యతో పాటు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించడానికి విద్యార్థులను ప్రాథమిక దశలోనే ఆటల వైపు మళ్లించాలని మంచి ఆరోగ్యం సత్ప్రవర్తన కలిగి గొప్ప క్రీడాకారులుగా రాణించడమే కాకుండా విద్యలో మంచి ఫలితాలు సాధిస్తారని అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతైనా అవసరమని ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామమూర్తి స్టాప్ సెక్రటరీ రమేష్ బాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఉత్సాహంగా 'నో బ్యాగ్ డే..'

- విద్యార్థుల ఆలోచన విధానంలో మార్పు వస్తుంది.
- సృజనాత్మకత కార్యక్రమాలపై ఆసక్తి రేకెత్తించవచ్చు.
- ప్రత్యేకంగా పరిశీలించిన ఎంఈవో బీవీ రామాచారి.

**పాలేరు ఆర్సీ, 23ఆగస్టు (తరంగాలు) :** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకతను బయటికి తీసుకురావడానికి, వారిలో నూతన ఆవిష్కరణలకు ఆలోచన రేకెత్తించడానికి మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించడం జరిగిందని ఎంఈవో బీవీ రామాచారి తెలిపారు. విద్యార్థులపై బడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుంచి ప్రతినెల నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే' అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను ఉపాధ్యాయుల సారథ్యంలో చేపట్టారు.



ఈ కార్యక్రమాలను మండల విద్యాశాఖాధికారి రామాచారి నేలపట్ల, కంసలితండా, లోక్యాతండ, పాలేరు ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థులు చేపట్టిన మట్టి వినాయకుల తయారీ, బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, పొడుపు కథలు, తదితర సృజనాత్మక కార్యక్రమాలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో. తో



పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ కు మోటార్ వాహనాల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి



**-ముక్కెర రామస్వామి డిమాండ్**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 23,తరంగాలు:** తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఏఐసిటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ రంగం నాయకుడు,ఎండీ మహబూబ్ పాషా నాయకత్వంలో వరంగల్ చార్బౌలి నోబుల్ ఫంక్షన్ హాల్లో ఎండి .మదర్ ఎంఏ. సలాం అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మొదటి మహాసభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిటియు
వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్,ఏ ఐ సి టి యు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల వరకు రవాణా రంగంలో ప్రధానంగా ఆటో ట్రాలీ టాక్సీ గూడ్స్ స్కూల్ బస్సులు వంటి వాటిలలో కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా ఉన్నత చదువులు చదువుకొని పీజీలు,డిగ్రీలు చేసి ఉద్యోగం లేక జీవనోపాధి కోసం స్వయం ఉపాధి వెతుక్కొని జీవనం కొనసాగిస్తున్నారు.అలాగే ఉమ్మడి వరంగల్ లో 40 వేల మంది ఆటో కార్మికులు ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.రవాణా రంగాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు.ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని,తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని, ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి క్రమక్రమంగా కోల్పోతున్నారని రోజంతా కష్టపడి పనిచేసిన 300 రూపాయలు చేతికి రావడం లేదని కుటుంబాలను పోషించుకోలేక అప్పుల పాలై దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎం.వి యాక్ట్ ముందుకు తీసుకురావడం మూలంగా కార్మికులకు ఎనలేని నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఆటో కార్మికులకు డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగిన గాయపడిన ప్రభుత్వాల నుండి ఎలాంటి సహాయం అందడం లేదన్నారు. తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కార్మికులకు చలాన్లు పెనాల్టీలు జైలు శిక్షలు వేయకుండా కార్మికులకు ప్రభుత్వాలు తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏఐసిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ మహాసభ అనంతరం 33 మంది తోని నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా ఎండీ మదర్, ఉపాధ్యక్షులు సూరి,డి రమేష్,లతీఫ్,బాబు,సంపత్, రహమతుల్లా, ప్రధాన కార్యదర్శిగా తాటికాయల రత్నం సహాయ కార్యదర్శులు దస్తగిరి యాకయ్య రాము ముస్తఫా పాషా బిక్షపతి లను ఎన్నుకోవడం జరిగింది.
ఎంజీఎం పోచం మైదాన్,లేబర్ కాలనీ,రైల్వే స్టేషన్,డి మార్ట్,వర్ధన్నపేట్,నర్సంపేట, కరీమాబాద్, రంగసాయిపేట,సంగెం, గీసుకొండ,హనుమకొండ, ధర్మసాగర్,హసన్పర్తి తదితర ప్రాంతాల నుండి 200 మంది ఆటో కార్మికులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ సి టి యు జిల్లా నాయకులు ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్,రాజు,నాగరాజు, వహీదు,కొత్తపెల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలుడి పట్ల అఘాయిత్యం జరిగినా పోక్సో కేసు వర్తిస్తుంది

**జిల్లాప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ**

**మహబూబాబాద్,ప్రతినిధి, ఆగస్టు. 23, తరంగాలు:** లైంగిక అఘాయిత్యం మైనర్ బాలుడి పట్ల జరిగినా కూడా అది పోక్సో చట్టం కింద కు వస్తుందని మహబూబాబాద్ జిల్లా ప్రధాన మూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. జిల్లాలో ఫోక్సో కేసుల నమోదు, విచారణ తదితర అంశాలని చర్చించటానికి జిల్లా స్థాయి అధికారుల సమావేశం శనివారం న్యాయ సేవ సదన్ లో నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సాధారణంగా మైనర్ బాలికల పట్ల లైంగిక అఘాయిత్యం జరిగితేనే ఫోక్సో చట్టం వర్తిస్తుందని అపోహ సమాజంలో ఉందని, కానీ 18 సంవత్సరాల లోపు వయసున్న బాలబాలికల పట్ల జరిగిన లైంగిక నేరాలన్నీ కూడా ఫోక్సో చట్టపరిధిలోకే వస్తాయని ఉద్ఘాటించారు. పోక్సో చట్టము మరియు భారతీయ న్యాయ సంహిత ల మధ్య తేడా వివరిస్తూ న్యాయమూర్తి భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసినట్లయితే నేరాన్ని నిరూపించవలసిన బాధ్యత ప్రాసిక్యూషన్/ పోలీసులపై




ఉంటుందని కానీ ఫోక్సో చట్టం ప్రకారం నేరం తాను చేయలేదని ముద్దాయి నిరూపించుకోవాల్సి ఉంటుందన్నారు. పిల్లలకు సంబంధించి ప్రభుత్వం ఏ చట్టం చేసినా బాలలందరూ మంచి వాతావరణంలో పెరగాలి అన్నదే వాటి ఉద్దేశమని ఆయన అన్నారు. బాలల యొక్క వయస్సును నిర్ధారించడానికి విద్యాసంస్థలు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం లేదా జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిఉంటుందన్నారు. ఒకవేళ ఈ రెండు అందుబాటులో లేనట్లయితే వైద్యులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రామాణికంగా చట్టం అంగీకరిస్తుందన్నారు. బాలల పట్ల లైంగిక నేరం జరిగినట్లు తెలిసినప్పటికీ పోలీసులకు ఫిర్యాదు చేయని వ్యక్తి కూడా ఈ చట్ట ప్రకారం శిక్షార్హుడే అని తెలిపారు. పోక్సో కేసులలో బాధితులకు చట్టం నిర్దేశించిన ప్రమాణాల మేరకు బాధిత నష్టపరిహారం అంద జేయడం జరుగుతుందన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్ మరియు న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని మాట్లాడుతూ ఫోక్సో చట్టము మరియు బాల్యవివాహాల నిరోధక చట్టాల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో కూడా వివిధ రకాల చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వెంకటయ్య, బాలల సంక్షేమ మండలి అధ్యక్షురాలు నాగ వాణి సభ్యులు డానియల్ అశోక్, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరేష్ సఖి భరోసా బాల రక్షాబంధన్ కు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖమ్మం మేయర్ సీటు ఎస్సీలకు కేటాయించాలి

**-ఖమ్మం కార్పొరేషన్ మేయర్ స్థానం రిజర్వేషన్ ఎస్సీ చేయాలి**

**-మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దా మల్ల సత్యనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు,**




**ఖమ్మం, ఆగస్టు 23,తరంగాలు:** వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖమ్మం మేయర్ సీటు ఎస్సీలకు కేటాయించాలని మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు డిమాండ్ చేశారు.మాల మహానాడు ఆధ్వర్యంలో ఖమ్మం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వివిధ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. కానీ ఇంతవరకు ఎస్సీలకు రిజర్వేషన్ మేయర్ కి కాలేదు. మేయర్ ఈసారి వచ్చే కార్పోరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానం ఎస్సి సామాజికవర్గానికి కి కేటాయించాలని మాల మహానాడు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ కమిషనర్ ని కోరారు. దానికి కమీషనర్ స్పందిస్తూ ఎన్నికల కమిషన్ వారికి విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ స్థానిక సరిత క్లినిక్ గుట్టమీద నీటి సమస్య ఉన్నందువలన దానిపై కమీషనర్ కి సరిత క్లినిక్ గుట్టమీద సుమారు 150 కుటుంబాలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారు పనికి పోతేనే ఇల్లు గడుస్తుంది రెండు గంటలు నీళ్లకోసమే సమయాన్ని కేటాయించాల్సి వస్తుంది. కాబట్టి దీనిపై ఆలోచించి వెంటనే వారికి ఇంటింటికీ , మిషన్ భగీరథ టాప్ కనెక్షన్ ను ఇచ్చి నిరుపేద కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని దీనిపై కమీషనర్ వెంటనే స్పందించి త్వరలో గుట్టమీద ఇంటింటికి టాప్ కనెక్షన్లు ఇచ్చే ఏర్పాటు చేస్తానని వారు చెప్పడం జరిగింది. సరిత క్లినిక్ గుట్టపై మిషన్ భగీరథ నీటిని కనెక్షన్లు ఆ 150 కుటుంబాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఇంచార్జ్ దామల్ల సత్యం, ఖమ్మంజిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు, మరియు మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను ,పాల్గొని వినతి పత్రాలుఅందజేశారు.

# నూతన ఎస్సై ని కలిసిన బిజెపి నాయకులు




**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 23,తరంగాలు :** వర్ధన్నపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయిబాబా ను బిజెపి వర్ధన్నపేట మండల శాఖ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయిబాబా కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు సాంబయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి బూత్ అధ్యక్షులు వేల్పుల కార్తీక్ ప్రధాన కార్యదర్శిలు సురేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలి

**-ప్రభుత్వం జానపద కళాకారుల కోసం జానపద అకాడమీ ఏర్పాటుచేయాలి**

**-తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి**

**-ఖమ్మంలో ఘనంగా జానపద దినోత్సవ వేడుకలు**




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు23(తరంగాలు)** అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని,జానపద కళాకారుల కోసం ప్రత్యేక జానపద అకాడమీని ఏర్పాటుచేయాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవనంలో శనివారం జానపద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం,కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జానపద కళాకారులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలూరి రాము అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హుస్సేన్,తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ.. జానపద కళాకారులకు ప్రభుత్వం తక్షణమే జానపద అకాడమీ ఏర్పాటుచేసి అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని కోరారు.1848 సంవత్సరంలో మిలియన్ థామస్ ఫోక్ లిటరేచర్ అనే పదాన్ని కనుగొని జానపద దినోత్సవంగా ప్రకటించారు.ఆగస్టు 22ను ప్రపంచ జానపద దినోత్సవంగా ప్రకటించి అన్ని జిల్లాలలో జానపద జాతరను నిర్వహించాలని ప్రభుత్వానికి విన్నవించారు.కాంగ్రెస్ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు వంగపండు పుల్లారావు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు నంద్యాల నాగేశ్వరరావు,కొచ్చర్ల గురవయ్య,కర్ష పుల్లయ్య,అద్దంకి నరసింహారావు,బొడ్డు నాగేశ్వరావు,పెద్దపాక విజయ్,డప్పు శ్రీకాంత్, డోలక్ నరేష్,ఉపేందర్,వంశీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సేవాభావం శ్లాఘనీయం



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 23,(తరంగాలు):** గత మూడు సంవత్సరాలుగా దైవ దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్యుల సేవాభావ దృక్పధం శ్లాఘనీయమని జఫర్గడ్ మండల తహశీల్ధార్ రాజేష్ రెడ్డి కొనియాడారు.జఫర్గడ్ లో పడమర కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రతి శ్రావణ మాసంలో రాష్ట్ర నలుమూలలనుండి పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుంటారు.సుదూర ప్రాంతాలనుండి వస్తున్న భక్తులకు సేవ చేయాలనే తలంపుతో జఫర్గడ్ ఆర్యవైశ్యులు గత మూడు సంవత్సరాల క్రితం గుట్ట కింద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొనసాగిస్తూ వస్తున్నారు.శ్రావణ మాసంలో చివరి శనివారం రోజున జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ పాల్గొని ఆర్యవైశ్యులు చేస్తున్న ఈ కార్యక్రమానికి కితాబు నిచ్చారు.అదే విధంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ. కరుణాకర్ రెడ్డి, కమిటీ అధ్యక్షులు చిట్టిమల్ల కృష్ణమూర్తి, కార్యదర్శి రాజయ్య,కోశాధికారి శ్రవణ్ కుమార్, కార్యవర్గం నాగరాజు, హరిశంకర్, సోమేశ్వర్,సంతోష్,రమేష్, శ్రీనివాస్, అశోక్ సుధీర్, శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్, వెంకన్న, దామోదర్, పూర్ణచందర్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలి



**జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్**





**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్.23, తరంగాలు:** ప్రతి గర్భిణీ స్త్రీ తన గర్భస్థ శిశువుకు హెచ్ఐవి మరియు సిఫిలిస్ సోకకుండా ఉండాలంటే గర్భము దాల్చగానే ఒకసారి, మరియు 7 నుంచి 8 నెలల గర్భ కాలములో మరొకసారి తప్పకుండా హెచ్ఐవి మరియు సిఫిలిస్ పరీక్షలు మీ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలోచేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్అన్నారు.తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఆంగన్వాడీ టీచర్లకు స్థానిక లయన్స్ క్లబ్ భవనం లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథో డ్ విచ్చేసి మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం గర్భిణీ స్త్రీలను ఆంగన్వాడీ కేంద్రాల వద్ద తప్పనిసరిగా నమోదు చేసి వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడం, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు ప్రసవ సమయంలో గాని, పాలు పట్టే సమయం లో హెచ్.ఐ.వి రాకుండా నిరోధించుటకు గర్భిణీ గా వున్నప్పటి నుండి ఆంటీ రెట్రో వైరల్ మందులు వాడటం వలన పుట్ట బోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా కాపాడవచ్చని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారిచే జారీచేయబడిన శుభవార్త కరపత్రం విడుదల చేశారు. ప్రోగ్రాం అధికారి లెప్రసి, ఎయిడ్స్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంగన్వాడీ టీచర్లు గ్రామస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు, గర్భిణీ స్త్రీలను సకాలంలో వైద్య పరీక్షలకు, అవసరమైన చికిత్సకు ప్రోత్సహించాల్సిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ టీచర్లు సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు, రాబోయే తరాలను హెచ్ఐవీ రహితంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించగలరని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంపిహెచ్ఈ ఓ లోక్య, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఎస్ఎస్కె మేనేజర్ రమేశ్, ఐసిటిసి కౌన్సిలర్ రమేశ్, అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గంధసిరి బొందయ్య గౌడ్ కి నివాళులర్పించిన మర్రి రంగారావు

**-చిలువేరు సమ్మి గౌడ్**






**కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి,ఆగస్టు.23, తరంగాలు:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు పిఏసి ఎస్ చైర్మన్ మర్రి రంగారావు,గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి,కోతి వెంకటరమణ, మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ జాతీయ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న శ్రీరత్న వెంకన్న




**సంగెం ఆగస్టు 23 (తరంగాలు)** మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన శ్రీరత్న విద్యాలయం కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు దక్కిందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చల్ల నాగార్జున రెడ్డి తెలిపారు. హైదరాబాదులోని నియో కన్వెన్షన్ హాల్లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్, ఉత్తమ కరస్పాండెంట్ల అవార్డుల కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ట్రస్మా అధ్యక్షుడు మధుసూదన్ హాజరై మాట్లాడుతూ విద్యారంగంలో ఉత్తమ సేవలు అందించిన కరస్పాండెంట్లకు, ప్రిన్సిపల్లకు జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. నిత్యం విద్యార్థినీ విద్యార్థులతో మమేకమై విద్యారంగ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న విద్యావంతులను గుర్తించి సన్మానించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జిల్లాకు చెందిన ఉత్తమ కరస్పాండెంట్లుగా కంది గోపాల్ రెడ్డి సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్, కాకతీయ బ్రిలియం స్టార్ కరస్పాండెంట్ కమలాకర్ రావు, విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్ల నాగార్జున రెడ్డి, స్నేహ ప్రగతి రెస్పాండెంట్ అశోక్ కుమార్, విశ్వజనిత్ కరస్పాండెంట్ హరికుమార్, శ్రీ సాయి విద్యాలయం కరస్పాండెంట్, గడ్డం వెంకటేశ్వర్లు విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ గిరిధర్, వికాస్ యుపిఎస్ కాపుల కనపర్తి కరస్పాండెంట్ సురేష్ కుమార్ ఉత్తమ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అవార్డులు దక్కాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రస్మా ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ,అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్లు లో రాగి వైరు దొంగిలించి అమ్ముతున్న 6 గురు వ్యక్తులు అరెస్టు



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు23(తరంగాలు) ఖమ్మం:**
రఘు నాథ పాలెం,అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.రైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న ముఠా సభ్యులు వారి వద్ద నుండి 100 కేజీల రాగి,20, 000 రూపాయలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు.కార్యక్రమంలో రఘు నాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై.నరేష్,ఎసై తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు,సంజీవ్ పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**బీ ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు**



**నర్సంపేట ఆగస్టు 24 తరంగాలు :**
ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని బీఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పి పి యూనిట్లో ఏర్పాటుచేసిన సమావేశంలో గోనె యువరాజు మరియు ఆశల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత మాట్లాడుతూ ఆశలకి జాబు చార్ట్ లో ఉన్న పనులు కాకుండా పారితోశిఖం లేని పనులను చేపిస్తున్నారని సబ్ సెంటర్ డ్యూటీలు చేయాలని ఆశలను ఒత్తిడి చేస్తున్నారని సర్వేల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని నెలవారి పారితోషకాలు రాకపోవడం వల్ల ఆశలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆశలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు 18 వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య, జమున, రమ మరియు భారతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ఆగస్టు 23 తరంగాలు:**
పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేస్తామని పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటీ కూడా ఇళ్లను ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొత్తం 90 మందికి మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే పిచ్చి పట్టి నట్లు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. మా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దొంగే, దొంగ.. దొంగ.. అన్న చందంగా ఉందన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్నా వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు ఉన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలి

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఆర్సి,ఆగస్టు 23,తరంగాలు:**
జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు .కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని,దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం ,వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు,వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం ,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల జిల్లాలోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు జనవరి ఒకటి, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని చెప్పారు. ఈ పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు కృషి చేయాలని ,ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పర్యవేక్షించాలన్నారు .ఆర్ డి ఓ సబ్ కలెక్టర్ లు వెంటనే వారి పరిధిలోని ఏపీఎంలు , తహసిల్దారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. వచ్చే శనివారం లోపు దరఖాస్తులన్నింటిని తహసిల్దారులు పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకు సమర్పించాలని ,ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపించాలని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అర్హత ఉన్న దరఖాస్తులను పంపించడం జరుగుతుందని కలెక్టర్ చేశారు. ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను పంపించాలని సూచించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తదితరులు మాట్లాడారు .

# పత్తి పంటలో అధిక దిగుబడి సాధించుటకు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

**జఫర్గఢ్ ప్రతినిధి, ఆగస్టు 23,(తరంగాలు):**
పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల నివారణకు, పంట నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగపడతాయని గుండాల ఎల్డిసి ప్రతినిధి అఖిలేష్, జి ఎల్ ఓ ఆఫీసర్ రీచా మారి సంస్థ పియూ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. జఫర్గఢ్ మండలంలోని తీగారం గ్రామంలో రైతులకు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణ, నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లూయిస్ డెఫ్రస్ కంపెనీ ఆధ్వర్యంలో మోడర్న్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంటలో గులాబీ రంగు పురుగులు అరికట్టడానికి రసాయనాలు వాడకుండా ఒక ఎకరానికి ఎనిమిది నుంచి పది లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రీయ పద్ధతులు, ముందస్తు జాగ్రత్తలు, సమర్థవంతమైన నియంత్రణ మార్గాలపై నిపుణులు క్లుప్తంగా వివరించారు. పత్తి పంటను కాపాడుకోవడంలో సమయానికి చర్యలు



తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలిపారు. లింగాకర్షణ బుట్టల యొక్క ప్రాముఖ్యతను ఉపయోగాలను రైతులకు వివరించారు. వ్యవసాయంలో సమగ్ర పంట సస్యరక్షణ విధానాల గురించి వివరించారు. పత్తి పంటలో అధిక దిగుబడి సాధించుటకు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. పత్తి పంటలో వచ్చే తెగుళ్లు, గులాబీ రంగు పురుగు పత్తి పంటలో ప్రధాన సమస్య కాబట్టి లింగాకర్షణ బుట్టల సహకారంతో నివారించవచ్చని తెలిపారు. ఎల్డిసి సంస్థ వారు బీసీ రైతులకు లింగాకర్షణ బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. కాబట్టి రైతులు తప్పనిసరిగా పత్తి పంటలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్డీసీ ప్రతినిధి అఖిలేష్, మారి సంస్థ పియూ మేనేజర్ చక్రపు వెంకటేశ్వర్లు,జి ఎల్ ఓ ఆఫీసర్ రీచా గ్రామ రైతులు మరియు సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# గణేష్ విగ్రహం ఊరేగింపు సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి

**గణేష్ విగ్రహ కమిటీ సభ్యులకు పలు సూచనలు.**
**ఏసీపీ తిరుపతి రెడ్డి కీలక సూచనలు**

**పాలేరు ఆర్సీ,23 ఆగస్టు (తరంగాలు)**
తిరుమలాయపాలెం సాంప్రదాయాల్లో భాగమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు, భక్తి శ్రద్ధల నడుమ,ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం తిరుమలాయపాలెం పోలీసు స్టేషన్లో,మండలానికి సంబంధించిన గణేశ్ విగ్రహాల నిర్వహణ కమిటీలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో జరుపవలసిన గణేష్ నవరాత్రుల్లో ఎలాంటి ఘర్షణలకు తావ్వివొద్దన్నారు. గణేష్ నిర్వహణ కమిటీయొక్క వివరాలు మీ సేవా ద్వారా టీ.ఎస్.పోలీస్ పోర్టల్ ఆన్లైన్ అప్లికేషన్లో పక్కగ్గా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో డీడీ కట్టి, విద్యుత్ శాఖద్వారా గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్ పొందాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా,తిరుమలాయపాలెం మండలంలో మొత్తం40 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో ఒక్కొక్క సెక్టర్ కు 10గ్రామాల చొప్పున, నాలుగు సెక్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని గణేష్ కమిటీ వారు వారి సెక్టర్ పరిధిలో నియమాలు పాటించాలన్నారు.



సౌండ్ పొల్యూషన్ లో భాగంగా సమయపాలన పాటిస్తూ.. మైక్ సెట్ లు నిర్వహించాలని తెలిపారు. ట్రాక్టర్ మరియు ఇతర వాహనాల్లో, గణేష్ విగ్రహం ఏర్పాటు చేసి ఊరేగింపు సమయాలలో, చిన్నపిల్లలు ప్రమాదాల బారిన పడే ప్రమాదం వున్నదని.అట్టి వాహనాలలో చిన్న పిల్లలను ఎక్కించరాదని సూచించారు.నిమజ్జనం సందర్భంగా, ఊరేగింపులకు డీజే అనుమతులు నిరాకరించడం జరిగిందని తెలిపారు. పక్కాగా నిమజ్జనం రూట్ మ్యాప్ ఇవ్వాలన్నారు. వాట్సప్ గ్రూపు ద్వారా గణేష్ కమిటీకి పోలీసువారి కో-ఆర్డినేషన్ ఉంటుందని గమనించాలన్నారు. భద్రతలో భాగంగా,ప్రతి గణేష్ మండపం వద్ద, తప్పనిసరిగా సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా..పోలీసు వారి సూచనలు పాటిస్తూ గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఆదేశించారు. స్థానిక ఎస్సై కూచిపూడి జగదీశ్, ఎంపీడీఓ షేక్.సిలార్ సాహెబ్,అదనపు ఎస్సై రామలింగ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు. గణేష్ మండపాల నిర్వహణ కమిటీలు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నర్సంపేటలో పడకేసిన పారిశుధ్యం










**-డ్రైనేజీ వ్యవస్థ పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి**
**-బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ డిమాండ్**

**నర్సంపేట ఆగస్టు 24 తరంగాలు:** నర్సంపేట పట్టణంలో అస్తవ్యస్తంగా మారినటువంటి డ్రైనేజీ వ్యవస్థ మరియు పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కు పట్టణంలోని పలు వార్డులలో ఉన్న సమస్యల గూర్చి వినతి పత్రం అందజేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనుల ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని చెత్తాచెదారం రోడ్డుపైకి రావడంతో ప్రజలకు మరియు బాటసారులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దోమల బెడద ఎక్కువై పట్టణ ప్రజలకు సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని పట్టణంలోని 21వ వార్డులో చింతల నరేందర్ ఇంటి వద్ద అదే వార్డులో గాంధీ విగ్రహానికి ప్రక్కన నాలుగవ వార్డులోని సర్వాపురం సతీష్ కిరాణం సమీపంలో 14వ వార్డులోని అంబేద్కర్ సెంటర్ నుండి అరవింద థియేటర్ వరకు 15వ వార్డులో ఎస్ బ్యాంకు పక్కన గల్లి లో 22వ వార్డులో అమరావతి గల్లి మూల మీద 19 వ వార్డులో ద్వారక పేట రోడ్డు లోని యూనియన్ బ్యాంకు సమీపంలో 21వ వార్డులోని పోలీస్ స్టేషన్ పక్క గల్లీలో 23వ వార్డులోని పూల మహేందర్ ఇంటి ప్రక్కన మరియు ట్రాన్స్ ఫార్మర్ దగ్గర 15వ వార్డులోని పాకాల రోడ్డు లీల హాస్పటల్ నుండి సమ్మారావు బిల్డింగ్ వరకు ఉన్న డ్రైనేజీ చిన్నపాటి వర్షానికే చెరువుల తలపిస్తోందని 13వ వార్డులోని గోల్డ్ స్మిత్ గల్లీ నుండి భూస సంపత్ ఇంటి వరకు డ్రైనేజీ మొత్తం రోడ్డుపై పారుతుందని ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ వార్డులో వర్షం పడిందంటే ఆయా వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని నర్సంపేట పట్టణంలో దోమల బెడద తగ్గడానికి స్ప్రే పిచికారి చేయించి మురికి కాలువలను రెండు రోజులకోసారి శుభ్రంగా ఉండే విధంగా చూసి రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను పెట్టుకుని ప్రతి వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లించి పట్టణ ప్రజలు అనారోగ్యాల పాలు కాకుండా సీజనల్ వ్యాధుల నుండి గట్టెక్కించాలని కమిషనర్ ను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బిజెపి మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి, నర్సంపేట బిజెపి ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు తప్పెట్ల సతీష్, చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా రైతు మృతి.



**పాలేరు ఆర్సీ23 ఆగస్టు(తరంగాలు)**
కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో రైతు యడవల్లి వీరభద్రారెడ్డి (52) శనివారం అనుమానాస్పందంగా మృతిచెందినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. వివరాలు.. పాలేరు గ్రామానికి చెందిన యడవల్లి వీరభద్రారెడ్డి శనివారం ఉదయం 8గంటల సమయంలో తన పొలంవద్ద మోటారు ఆన్ చేయడానికి వెళ్లి, ఎంతకీ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా బావిలోని ఫుట్ బాల్ దగ్గర విగతజీవిగా ఉన్నాడని పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని సందర్శించి, పోస్టుమార్టం నిమిత్తం దేహాన్ని ఆసుపత్రికి తరలించామని తెలిపారు. వీరభద్రారెడ్డి కుమారుడు యడవల్లి నిఖిల్ రెడ్డి తన తండ్రి విద్యుత్ షాక్ వల్లగాని, పాముకాటు వల్లగాని, మరే ఇతర కారణంతోనే చనిపోయి ఉంటాడో అని సమగ్రంగా దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోండి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి,23 ఆగస్టు(తరంగాలు)**
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగెత్తిపోయారని.. ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ ,రోడ్లు ,మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని.. గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ..అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని.. కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ,మహేశ్వరి శ్రీహరి ,పగుడాల శిరీష బాబురావు , మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్ ,పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం





**-అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి**
**అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఈ) లో ఘనంగా కెప్టెన్స్ మరియు వైస్ కెప్టెన్స్ ప్రమాణస్వీకారోత్సవం మరియు గ్రీన్ డే కార్నివల్**

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 23,తరంగాలు :** విద్యార్థులకు ప్రాథమిక దశనుండే నాయకత్వ లక్షణాలను తెలపాలని, వాటిని పెంపొందించుకునే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఇ) లో వేడుకగా నిర్వహించినటువంటి కెప్టెన్స్ మరియు వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం తోపాటు అట్టహాసంగా నిర్వహించిన గ్రీన్ డే కార్నివల్ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి హాజరై వారు మాట్లాడారు.విద్యార్థులకు పలు విషయాల పట్ల సమగ్రమైన అవగాహన ఉండాలని ముఖ్యంగా




సమాజంలో నిర్వర్తించవలసినటువంటి వివిధ బాధ్యతలను విద్యార్థులకు తెలియని తెలియజేయవలసిన అవసరం చాలా ఉన్నదని గుర్తు చేస్తూ ప్రతి విద్యార్థికి విద్యతో పాటు నైతికల విలువను పట్ల విస్తృతంగా అవగాహన కల్పించి జాగృతం చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి ప్రణాళికల ద్వారా విజయాన్ని నమోదు చేసి మార్గదర్శకంగా ఉండాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లక్ష్యంగా ప్రతి విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల ఆయన లక్ష్య ఎ తేజస్ ఎ సరస్ ఎ ధ్రువ కెప్టెన్లు, వైస్ కెప్టెన్స్ లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల ద్వారా ఎన్నుకోబడినటువంటి క్యాప్టెన్స్,వైస్ కెప్టప్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రమాణస్వీకారోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించడం పాఠశాల సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పారు. ధ్రువ హౌస్ కెప్టెన్ సిహెచ్ రిషిక,లక్ష్య హౌస్ కెప్టెన్ ఎం అక్షిత,సరస్ హౌస్ కెప్టెన్ వి సన్నిజా రెడ్డి,తేజస్ హౌస్ కెప్టెన్: బి హరిప్రియ ఎన్నికయ్యారు.గ్రీన్ డే ఉత్సవాలు చిన్నారులకు వివిధ రంగుల పట్ల అవగాహన కల్పించడంతోపాటు రంగుల ఆధారంగా వివిధ రకాలైన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్సాహం పెరుగుతుందని చెప్పారు.వార్షిక ప్రణాళికలో భాగంగా ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు గ్రీన్ డే ను చాలా ఘనంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. గ్రీన్ డే ఉత్సవాలలో భాగంగా పాఠశాలను వివిధ ఆకుపచ్చ వస్తువులతో అందంగా అలంకరించి వేడుకకు మరింత వన్నె తెచ్చారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు మరియు ఆలపించిన పాటలు ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-బ్యాగ్ లెస్ డే సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహణ**
**-మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు23(తరంగాలు) ఖమ్మం :**
పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు.ఈ




సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ...బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మోమినాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ నిర్వహించడాన్ని అదనపు కలెక్టర్ అభినందించారు.ప్రతి నెలా 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది

**కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్,23 ఆగస్టు(తరంగాలు)**
షాపూర్ నగర్ లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్దకు వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం నాయకులు,ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్యుల సుఆలోచన సుపరిపాలన లో భాగంగా ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన ముందుకు దూసుకెళ్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమా పథకాలను ప్రజలు సద్వినియోగ పార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మడు జోరు ఇప్పట్లో ఆగేలా లేదుగా..


## తెలుగులో తగ్గిన అవకాశాలు.. కోలీవుడ్ లో వరుస ఆఫర్స్..

ఫస్ట్ మూవీతోనే తెలుగులో సంచలన విజయం సాధించింది. తక్కువ సమయంలోనే సౌత్ ఇండస్ట్రీలో విపరీతమైన ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. దీంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస అవకాశాలు వచ్చాయి. కానీ ఆ తర్వాత అదృష్టం కలిసిరాలేదు.కృతిశెట్టి... తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేని పేరు. ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఒక్క సినిమాతో కుర్రాళ్ల హృదయాలను దోచేసింది.ఉప్పెన సినిమా తర్వాత తెలుగులో ఆమె ఫాలోయింగ్ ఓ రేంజ్ లో పెరిగిపోయింది. దీంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. వరుసగా మూడు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న ఈ చిన్నది.. నెమ్మదిగా వరుస డిజాస్టర్స్ అందుకుంది.ఇప్పుడు తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం తమిళంలో మూడు సినిమాల్లో నటిస్తుంది. కార్తీ, రవిమోహన్, ప్రదీప్ రంగనాథ్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది కృతి శెట్టి.ఈ సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే. ప్రదీప్ రంగనాథ్ జోడిగా చేసిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ సినిమా వచ్చే నెల 18న రిలీజ్ కానుంది. అలాగే కార్తీ, రవి మోహన్ సరసన నటిస్తున్న సినిమాలపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి.




# తేజ సజ్జా సూపర్ యోధగా ఎలా మారాడంటే..

యువ నటుడు తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్–అడ్వెంచర్ చిత్రం 'మిరాయ్'. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ.జీ. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నాడు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పురాణాల ప్రకారం, అశోక చక్రవర్తి కళింగ యుద్ధం తర్వాత పశ్చాత్తాపంతో తొమ్మిది పవిత్ర గ్రంథాలను సృష్టించాడు. ఈ గ్రంథాలను కాపాడే యోధుల్లో ఒకడిగా తేజ సజ్జ కనిపించనున్నారు. ఈ గ్రంథాలను దక్కించుకోవడానికి ప్రయత్నించే దుష్టశక్తిని (మంచు మనోజ్) అతను ఎలా ఎదుర్కొంటాడనేది ఈ సినిమా కథ. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేడు తేజ సజ్జా బర్త్‌డే కానుకగా మూవీ నుంచి మిరాయ్ మేకింగ్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో తేజ సూపర్ యోధగా మారడానికి ఎలా కష్టపడ్డాడో చూయించారు మేకర్స్.





# అదే తప్పు మళ్లీ మళ్లీ చేస్తున్న కీర్తి సురేష్..

## ఉన్న పేరు చెడగొట్టుకుంటుందా?

సినిమా ఇండస్ట్రీలోకి ఎన్నో ఆశలు, కలలతో వచ్చేవారు చాలా మంది ఉంటారు. ఒకటి రెండు హిట్లు రావడం సరే కానీ ఆ క్రేజ్‌ను నిలబెట్టుకోవడమే నిజమైన సవాలు. ఒకసారి మనం అనుకున్న స్థాయిలో అవకాశాలు రాకపోయి పర్లేదు, కానీ ఉన్న పేరు కూడా దెబ్బతింటే, మళ్లీ మునుపటిలా ఎదగడం అసాధ్యమే. ఈ తరహా పరిస్థితులను ఇప్పుడు కీర్తి సురేష్ ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. 2018లో వచ్చిన మహానటి సినిమాతో ఆమె సినీ పరిశ్రమలో ఒక మైలురాయిగా నిలిచింది. సావిత్రిగా చేసిన ఆమె పోషణ, నటనకు విమర్శకులు, ప్రేక్షకుల నుంచి అపారమైన ప్రశంసలు వచ్చాయి. అదే సినిమా ఆమెకు జాతీయ పురస్కారాన్ని కూడా తీసుకొచ్చింది.అయితే ఆ తరువాత ఆమె కెరీర్ గమనం తగ్గుతూ వచ్చింది. కొన్ని మంచి సినిమాలు చేసినా, "మహానటి" స్థాయి హిట్ మాత్రం రాలేదు. "దసరా" వంటి సినిమాలతో మెప్పించినా, వాటి తర్వాత ఆమె కెరీర్ మరింత బలపడేలా మారలేదు. ఇప్పుడు తాజాగా తమిళ పరిశ్రమలో కీర్తి చేయబోతున్న ఒక కొత్త సినిమా గురించి వార్తలు వైరల్ అవుతున్నాయి. డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమా ఒక కొత్త దర్శకుడు డైరెక్ట్ చేయబోతున్న ప్రాజెక్ట్‌గా సినీ వర్గాల్లో చెబుతున్నారు. ఇందులో కీర్తితో పాటు మరో హీరోయిన్ కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో ఆమె అభిమానుల్లో ఆందోళన మొదలైంది. "ఇలాంటి కథలు ఎంచుకోవడం, కొత్త దర్శకులతో పని చేయడం ఆమె స్థాయికి సరిపోయేదేనా?" అన్న చర్చ సాగుతోంది ఇద్దరు హీరోయిన్స్ ఉన్న సినిమాలు, డిఫరెంట్ కాన్సెప్ట్స్ కీర్తికి ఎంత వరకు ఉపయోగపడతాయి అన్నది ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్నగా మారింది. కీర్తి నటించిన రివాల్వర్ రీటా విడుదలకు సిద్ధంగా ఉంది. మరో సినిమా కన్నె వేడి ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఈ రెండు చిత్రాలపై కూడా అంచనాల కన్నా ఆందోళనే ఎక్కువగా ఉంది. ఒకవేళ ఇవి ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతే, ఆమె తీసుకున్న తాజా నిర్ణయాలపై పునః పరిశీలించుకోవల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇక బాలీవుడ్‌లో కీర్తి చేసిన ఎక్స్‌పోజింగ్ రోల్స్ కూడా ఆమెకి నెగెటివిటీని తెచ్చిపెట్టింది. చాలా మందికి ఇన్స్పిరేషన్‌గా ఉన్న కీర్తి ఇలాంటివి చేయాలా? అంటూ కొందరు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# ఆ బ్లాక్ బస్టర్ హిట్ మిస్ చేసుకున్న వైష్ణవి చైతన్య..

## ఏ సినిమానో తెలుసా.. ?

వైష్ణవి చైతన్య.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో చిన్న చిన్న షార్ట్ ఫిల్మ్స్ ద్వారా యూట్యూబ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా షణ్ముక్ జస్వంత్ తో కలిసి ఆమె చేసిన సాఫ్ట్ వేర్ డెవలపర్ సిరీస్ ఏ స్థాయిలో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు.ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. షార్ట్ ఫిల్మ్స్, సినిమాలు, ఇన్ స్టా రీల్స్ ద్వారా భారీ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. బేబీ సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసింది. ఆనంద్ దేవరకొండ నటించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. ఈ సినిమాతో వైష్ణవి చైతన్య ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. బేబీ సినిమాతో టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ స్టార్ స్టేటస్ సంపాదించుకున్న వైష్ణవికి.. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టాయి.బేబీ తర్వాత లవ్ మీ, జాక్ వంటి చిత్రాలతో ఆకట్టుకుంది. ప్రస్తుతం చేతిలో మరిన్ని చిత్రాలతో బిజీగా ఉంది. పదిహేనేళ్ల వయసులోనే నటిగా అవకాశాల కోసం ప్రయత్నాలు స్టార్ట్ చేసింది వైష్ణవి. గతంలో బేబీ మూవీ ప్రమోషన్లలో తన జర్నీ గురించి అనేక విషయాలు పంచుకుంది. ఓ ఈవెంట్ లో ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్యాన్స్ చేస్తే ఏడు వందలు ఇచ్చారని తెలిపింది. ఇక బేబీ సినిమాకు ముందు ఆమె రెండు సినిమాలకు అగ్రిమెంట్ చేసుకుందట.అందులో ఒకటి బలగం సినిమా. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకుంది. అయితే ఈ సినిమాకు ముందుగా వైష్ణవిని ఎంపిక చేసుకున్నారట. కానీ అప్పటికే ఆమె బేబీ సినిమాతో బిజీగా ఉండడంతో బలగం నుంచి తప్పుకుందట. దీంతో బేబీ కోసం బలగం బ్లాక్ బస్టర్ హిట్ మిస్ చేసుకుంది. కానీ ఆ తర్వాత వచ్చిన బేబీ మూవీ సైతం భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో తెలుగులో ఆమె క్రేజ్ మారిపోయింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana